## అభిప్రాయాలూ - సలహాలూ

ఫిబ్రవరి నెల ముఖ చిత్రం చూడగానే మా వూరు పరుగెత్తుకుని వెళ్ళాలనిపించింది. ప్రతి సంచిక లానే, సుజనరంజని ప్రతి ముఖ చిత్రమూ ఆకర్షణీయంగా ఉంటుంది. ఇలాంటి పల్లె పట్టుల చిత్రాలు మరిన్నింటిని ముఖ చిత్రాలుగా అందిస్తారని ఆశిస్తూ, మీ కళాదృష్టికి అభినందనలు తెలియచేస్తున్నాం.

అంట్యాకుల నరిసి రెడ్డి

ఇండియానా పోలిస్

ఈ నెల కథలు రెండూ కరుణ రసంతో కూడి ఎంతో ఆర్ద్రంగా వున్నాయి. పూడిపెద్ది శేషశర్మ గారి కథ కళ్ళవెంబటి నీళ్ళు తెప్పించింది. చిట్ట చివరి దృశ్యం ఇంకా వెంటాడుతూనే వుంది. చాలా వాటి విలువ పోయాక గానీ తెలీదు..ముఖ్యంగా పెద్ద వారి విషయంలో మరీనూ..

ఎస్.వి. జయప్రదా దేవి

ఆరెంజ్ కౌంటీ, కాలిఫోర్నియా

'నేనూ కర్ణుడూ ' కథలో కొత్తదనం లేక పోయినా చివరంటా చదివించే కథనం బావుంది. ఈ శైలిలో మరిన్ని నూతన ఇతివృత్తాలు తీసుకుంటే రచయిత(త్రి) మరింత రాణించ గలరు.

పురాణం రంగనాథ శర్మ

హైదరాబాదు




ఈ నెల కవితలలో దేవదానం రాజు గారి కవిత తప్ప మిగతావి మరీ సాదా సీదాగా వున్నాయి. కవితలకి ప్రచురించిన బొమ్మలు ఒక క్షణం ఆగి చూసి, మళ్ళి కవితలు చదివించాయి..

రావి శ్రీమన్నారాయణ మూర్తి

న్యూజెర్సీ

జలంధర గారి స్త్రీ పాత్రల విశ్లేషణ చాలా సమగ్రంగా, విషయ పరిజ్ఞానంతో కూడుకొని ఉంటోంది. మొత్తం పుస్తకాల్ని చదవలేక పోయిన నాలాంటి వారికి, ఈ విశ్లేషణా వ్యాసాలు చాలా విషయాల్ని చెబుతున్నాయి.

ఎ.ఆర్. శిరీష కుసుమ

విజయవాడ

ఈ నెల మొదలైన ఆవలి తీరం లో సులభమైన శైలితో, విభిన్న కోణాన్ని ఆసక్తికరంగా విశ్లేషించారు. తెలిసిన విషయాలే ఐనా కొత్త వెలుగులు ఫోకస్ చేశారు, ఆయా అంశాల మీద. రచయిత్రి గారికి అభినందనలు

ఎం. సుజాతా దివాకర్

బఫెలో గ్రోవ్, ఇల్లినాయిస్

నాన్నకు జేజే, విదేశాల్లో తొలిరోజులు ..చాలా ఇంట్రెస్టింగ్ గా వుంటున్నాయి. ప్రతి ఆర్టికల్ చదువుతున్నప్పుడూ, మా అనుభవాలూ, మా వ్యక్తులూ గుర్తొస్తున్నారు. అందరూ పాల్గొనేలా మీరు ప్రవేశపెట్టిన ఈ శీర్షికలు మా లాంటి నాన్-సీరియస్ రీడర్స్ కి బాగా నచ్చుతున్నాయి.

సత్య రమణా నాయుడు
ఫెయిర్ వ్యూ, టెన్నిసీ



మొత్తానికి మా అభిమాన రచయిత చిట్టెన్ రాజు గారిని వ్యక్తిగతంగా మాకు దగ్గర చేశారు. వారు రాసిన చూపులు కలిసిన శుభవేళ వారి అమెరికాలక్షేపం లానే కడుపుబ్బ నవ్వించింది. ఆఫీసునుంచీ రాగానే ఒక్కో సారి వారు రాసిన అమెరికాలక్షేపం పాత ఆర్టికల్స్ చదువుతుంటాను, రిలాక్స్ అవడం కోసం.. వారు ఇలానే మమ్మల్ని పదికాలాలు నవ్విస్తూ వుండాలని ఆశిస్తూ..

విష్ణుభొట్ల సత్యమూర్తి
ఫీనిక్స్, అరిజోనా

గత సంవత్సరం నుంచీ మీరు ప్రచురిస్తున్న గజల్స్ చదువుతున్నాను, వింటున్నాను. ప్రతి గజల్ మనసుని సూటిగా తాకుతోంది. చక్కటి భావాలూ, వాటి గాఢతని ద్విగుణీకృతం చేసే వాక్యనిర్మాణం.. గజల్ అంతరంగాన్ని వక్కలంక సూర్య గారి గళం నూటికి నూరు శాతం శ్రావ్యపేయంగా వినిపిస్తోంది. ఇంత చక్కటి ప్రయోగాన్ని అందించిన మీకు నా అభినందనలు.

సత్యనారాయణ చౌదరి కొత్తపేట
బాల్టిమోర్, మేరీలాండ్